
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 45 | మంగళవారం 24 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# ఆర్డీటీ సేవల కొనసాగింపు
# ప్రజా విజయం

- ఉత్కంఠకు ముగింపు
- ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించిన కేంద్ర ప్రభుత్వం
- ప్రత్యేక చొరవ చూపిన సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్
- ఢిల్లీలో ప్రత్యేక కమిటీ రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రి సానా సతీష్ బాబు శ్రీకృష్ణదేవరాయలు
- కలిసికట్టుగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన అనంతపురం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు







**(అంకుశం, అనంతపురం, మార్చి 24):** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) కింద కేంద్రం నిలిపివేసిన ఉత్తర్వులను పునరుద్ధించే విషయంలో ప్రజలు విజయం సాధించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు, తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్డీటీ సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా లక్షలాది మందికి ఇళ్లు నిర్మించిన విషయం తెలిసిందే. - మిగతా2లో







# నిప్పుపై నిగ్గు తేల్చండి

## అమరావతిలో జరుగుతున్న వరుస అగ్నిప్రమాదాలపై కారణాలు వెలికి తీయండి

## అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**(అంకుశం, అమరావతి, మార్చి 24):** రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం ఆదేశించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందని... ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు... ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న - మిగతా2లో

# ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

## విశాఖలో రూ. 100 కోట్లతో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్

## సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్



**(అంకుశం, అమరావతి, మార్చి 24):** రాష్ట్ర పర్యాటక రంగం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మారుతోందని, ఈ రంగంపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి దుర్గేష్ తన ఛాంబర్ లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా రాబోయే 15 ఏళ్లకు ఏపీటీడీసీ ఆర్థిక ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో సీఎంతో జరిగిన మీటింగ్ వివరాలు, దిశానిర్దేశం చేసిన అంశాలు, నూతన - మిగతా2లో

# అనంతలో కదం తొక్కిన
# ఎర్ర సైన్యం సిపిఐ

- అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
- పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి 5లక్షల ఇవ్వాలి
- సూపర్ సిక్స్ హామీలు అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- పవన్ కళ్యాణ్ నేడు మీ ప్రభుత్వం లో జరుగుతున్నది ఏమిటని??లి
- అనంతపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర మహాధర్నాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ



# ఆర్డీటీ సేవల కొనసాగింపు ప్రజా విజయం

-మొదటిపేజీ తరువాయి

ఎఫ్‌సీఆర్‌ను కేంద్రం రెన్యూవల్ చేయకపోవడంతో నిధులు లేక ఏడాదిగా ఆర్డీటీ సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై అనంతపురం జిల్లాలో ఆర్డీటీ నుంచి లబ్ధిపొందినవారందరూ కొన్ని నెలలుగా ఆందోళన చేస్తూనే ఉన్నారు. అనంతపురం జిల్లాలోని ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్పిపి కమ్యూనిస్టు పార్టీలు కుల సంఘాలు జర్నలిస్టు సంఘాలు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తున్నాయి దీని ఫలితమే ఈ విజయమని మేధావులు భావిస్తున్నారుదీనికి తోడు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తెలుగుదేశం పార్టీకి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు ఈ విషయమై కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సంస్థను కాపాడాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా చంద్రబాబు, లోకేష్ వివిధ సందర్భాల్లో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతిసారి ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ ఢిల్లీలో ఆర్డిటి సమస్యను పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో రాజ్యసభ సభ్యులు సామా సతీష్ బాబు గుంటూరు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యను ఒక కొలిక్కి తెచ్చారు వారి కృషి ఫలితమే అనంతపురం జిల్లా వాసులకు కేంద్రం శుభవార్త చెప్పింది. విదేశాలనుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కింద నిలిపివేస్తూ ఏడాది క్రితం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆ సంస్థ ఎఫ్‌సీ (ఫారిన్ కాంట్రిబ్యూషన్) ఖాతాల్లో ఉన్న నిధులను వినియోగించడానికి ఆటంకం ఏర్పడింది. ఫలితంగా ఈ సంస్థ చేపడుతున్న విద్య, వైద్యం, స్వయం ఉపాధి కార్యక్రమాల అమలుకు అంతరాయం కలిగింది. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంది.



సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎంపీలు దీన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఎఫ్‌సీఆర్ఏను కేంద్రం రెన్యువల్ చేసింది. పేదల కోసం దశాబ్దాలుగా అద్భుత సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధుల అంశంలో ఉన్న సమస్య పరిష్కరించిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాకు ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాల్లో వివిధ రకాల సేవలను ఆర్డీటీ అందిస్తోందని చెప్పారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి వస్తున్న నిధులను నిలిపివేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయంతో సంస్థ సేవలకు అంతరాయం కలిగిందన్నారు. సంస్థ అందిస్తున్న సేవలను వివరించి, ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆయన చూపిన ప్రత్యేక చొరవతో నేడు అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి.. ఈ ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతున్న లక్షలాది మంది పేద ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీఎం పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో భాగమైన ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా అందేలా చూస్తానని గతంలో మాటిచ్చానని మంత్రి నారా లోకేశ్ గుర్తుచేశారు. సమస్యపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపామని.. దశాబ్దాలుగా ఆర్డీటీ చేస్తున్న సేవలను వివరించానని తెలిపారు. ఇప్పుడు అడ్డంకులన్నీ తొలగిపోయాయని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాకు లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు.

# అనంతలో కదం తొక్కిన ఎర్ర సైన్యం సిపిఐ





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో సిపిఐ ఎర్రసైన్యం కదం తొక్కింది వందలాదిగా పేదలు తరలివచ్చి భారీ ధర్నా నిర్వహించారు గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలు ఎర్రజెండా పట్టి అనంతపురం నగరంలోని ఆర్డిఓ ఆఫీస్ వద్ద కదం తొక్కారు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోలిఅర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు అనంతపురం నగరంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అధ్యక్షతన మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలు ఎన్నికలో ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు.రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో బ్రతకడానికి అవకాశం లేక పట్టణ ప్రాంతాల్లో ఉండాలి ఇక్కడ కూలి నాలి పనులు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రాంతాలకు వస్తున్న ప్రజలకు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీగా అడుగుతున్నాం రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలి.చంద్రబాబు నాయుడు కి మరియు జగన్మోహన్ రెడ్డికి ఇల్లు కట్టుకోవడానికి ఎకరాల ఎకరాలు కావలి కానీ పేదలకు మాత్రం రెండు మూడు సెంట్లు కూడా ఇవ్వరా అని మండిపడ్డారు. ప్రభుత్వ భూములేమో 99 పైసలకు కంపెనీలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు.పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి, ఈ మధ్య చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు మీరు ఎక్కువ మందిని పిల్లలు కనాలి అని మాట్లాడుతున్నారు వారికి కనీసం ఇల్లు స్థలాలు కూడా కూడా ఇవ్వడం లేదు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇల్లు స్థలాలు కోసం ఒక్క ఎకరా భూమి కూడా కేటాయించలేదు.లిఅని రామకృష్ణ ఆరోపించారు ప్రతి సంవత్సరం జనవరికి జాబ్ క్యాలెండర్ ఇస్తాను అన్నావ్. మొన్న ఉగాదికి 10, వేల ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు,ఎన్నికలలో అధికారంలోకి వస్తేనే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాల గడిచిన అమలు చేయలేదు అని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు..10 సంవత్సరాలు కావస్తుంది టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు డీడీలు చెల్లించి నేటికి వాటిని వారికి స్వాధీనం చేయలేదు తక్షణమే డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికీ టిడ్కో ఇల్లు ఇవ్వాలని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు పేదల ప్రజల సమస్యలు గానీ కష్టాల మాత్రం మాట్లాడడం లేదు. ఇళ్ల స్థలాల కోసం గాని పెన్షన్ల కోసం గాని ఉద్యోగాల కోసం గాని మాట్లాడుకోకుండా ఎక్కడ డబ్బులు వస్తాయి ఎక్కడ స్థలాలు ఉన్నాయి అంటే అక్కడ వాలిపోతున్నారు. స్థలాలను కబ్జా చేయాలి డబ్బులు సంపాదించాలి రాబోయే ఎన్నికల్లో కోట్ల రూపాయలు కుమ్మరించి మళ్లీ గెలవాలన్న ధ్యేయమే ఎమ్మెల్యేలలో ఉన్నదని మండిపడ్డారు.రాష్ట్రంలో అద్వాన అద్వాన పరిస్థితి నడుస్తుందని పేర్కొన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దొంగబియ్యం సరఫరా చేస్తున్నారు సీజ్ ద షిప్ అని అన్న పవన్ కళ్యాణ్ నేడు మీ ప్రభుత్వంలో దొంగ బియ్యం సరఫరా జరగలేదా అని ప్రశ్నించిరూ రాష్ట్రంలో దొంగ బియ్యం సరఫరా చేస్తున్న లారీలు ఆపితే రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు కచ్చితంగా రేషన్ బియ్యం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పేదవారికి చాలామందికి అర్హులైనప్పటికీ పెన్షన్ లో రావడం లేదు, లక్షలాది మంది బాధితులు ఉన్నారని వారికి న్యాయం చేయాలి. డిమాండ్ చేశారు.భవిష్యత్తులో పేద ప్రజల కష్టాల కోసం రాష్ట్రమంతా కదం తొక్కాలి సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి సహాయ కార్యదర్శిలు మల్లికార్జున రాజారెడ్డి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా సర్జీ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్ నగర కార్యదర్శి శ్రీరాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి రామకృష్ణ టి నారాయణస్వామి పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య రమణయ్య రమేష్ రాజేష్ కుళ్లాయిస్వామి వై ఎల్ రామాంజనేయులు మల్లికార్జున పెద్దయ్య చిన్నప్ప యాదవ్ పార్వతీ ప్రసాద్ నాయకులు హనుమంతు రాయుడు కొత్రేస్ బండి రామకృష్ణ ఆనందు రవీంద్ర సనప రామకృష్ణ శివ అల్లిపిర సిపిఐ జిల్లా సమితి సభ్యులు ప్రజాసంఘాల నాయకులు అనంతపురం రాప్తాడు సింగనమల కూడేరు ప్రాంతాల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నిక

జేడీయూ జాతీయ అధ్యక్షుడిగా నీతీశ్ కుమార్ మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కీలకమైన పార్టీ పదవి కోసం కేవలం ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం (మార్చి 24న) ఉదయం 11 గంటలకు ముగిసింది. దీంతో ఆయనే మళ్లీ జేడీయూ జాతీయ అధ్యక్షుడు కావడం ఖరారైంది. ఈమేరకు వివరాలతో జేడీయూ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నీతీశ్‌కు ఎన్నిక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. జేడీయూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ రాజ్యసభ ఎంపీ అనీల్ ప్రసాద్ హెగ్డే ఎన్నిక పత్రాన్ని నీతీశ్‌కు ప్రదానం చేస్తారని తెలిపింది. ఈ కార్యక్రమంలో జేడీయూ పార్లమెంటరీ పార్టీ నేత సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్), రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్, ఇతర సీనియర్ నేతలు పాల్గొంటారని పేర్కొంది.

**వరుసగా నాలుగోసారి జేడీయూ చీఫ్ పదవి**

జేడీయూ జాతీయ అధ్యక్ష పదవికి నీతీశ్ ఎన్నిక కావడం వరుసగా ఇది నాలుగోసారి. ఆయన తొలిసారిగా 2016లో శరద్ యాదవ్ స్థానంలో జేడీయూ అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. ఇక 2019లో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబర్‌లో లలన్ సింగ్ రాజీనామా తర్వాత మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు 2026 మార్చిలో నాలుగోసారి పార్టీ చీఫ్‌గా ఎన్నికయ్యారు.




ఈ కొత్త పదవీకాలం 2028 వరకు కొనసాగుతుంది.

**20 ఏళ్ల సీఎం పదవికి వీడ్కోలు : ఇక జాతీయ రాజకీయాల్లోకి**

మార్చి 16నే రాజ్యసభ ఎంపీగా నీతీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ, నిబంధనల ప్రకారం మరో ఆరు నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగొచ్చు. కానీ ఆయన ఈ నెలాఖరులోగా సీఎం పదవికి రాజీనామా చేసి, ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలను స్వీకరించే అవకాశాలు ఉన్నాయి. దీంతో నీతీశ్ 20 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీకాలం ముగియనుంది. రాజ్యసభ ఎంపీ పదవిని స్వీకరించడం ద్వారా నీతీశ్ కుమార్ లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్ ఇలా నాలుగు సభల్లోనూ సభ్యునిగా పనిచేసిన అరుదైన గౌరవాన్ని పొందుతారు.

**మా విన్నపం వల్లే నీతీశ్ నామినేషన్ : సంజయ్ కుమార్ ఝా**

ఇటీవలే జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా కీలక వ్యాఖ్యలు చేశారు. జేడీయూ జాతీయ అధ్యక్ష పదవి కోసం నీతీశ్ కుమార్ తరఫున తామే నామినేషన్‌ను దాఖలు చేశామని ఆయన వెల్లడించారు. కేవలం పార్టీ నేతల విన్నపం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను చేపట్టేందుకు నీతీశ్ సిద్ధమయ్యారని స్పష్టం చేశారు.

**బిహార్ వికాసం కోసం జేడీయూను నీతీశ్ నడపాలి : రామ్‌నాథ్ ఠాకూర్**

నీతీశ్ కుమారే తమ పార్టీ అధినేత అని జేడీయూ రాజ్యసభ ఎంపీ రామ్‌నాథ్ ఠాకూర్ తెలిపారు. పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను ఆయన చేపడుతున్నారని చెప్పారు. బిహార్ వికాసం కోసం జేడీయూను జాతీయ స్థాయిలో నీతీశ్ నడపాల్సిన అవసరం ఉందన్నారు.

**జేడీయూకు కేసీ త్యాగి గుడ్‌బై**

జేడీయూ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన సీనియర్ నేత కేసీ త్యాగి మార్చి 17న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన మార్చి 22న రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డీ) పార్టీలో చేరారు. కేసీ త్యాగికి ఆర్ఎల్‌డీ చీఫ్, కేంద్ర మంత్రి జయంత్ చౌదరి స్వాగతం పలికారు. తాజాగా కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ తనకు, నీతీశ్ కుమార్‌కు ఎలాంటి వ్యక్తిగత గ్యాప్ లేదని తేల్చి చెప్పారు.

## నిప్పుపై నిగ్గు తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదాలను దష్టిలో పెట్టుకుని కుట్ర కోణం ఉందా అనే విషయం కూడా విశ్లేషించి వాస్తవాలు బయటకు తీయాలన్నారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద నిర్మాణ సంస్థకు చెందిన పైపులు గత రాత్రి దగ్ధం అయిన ఘటనపై సచివాలయంలోని తన చాంబర్‌లో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ కుమార్ లడ్డాలతో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమద ఘటన గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏ సమయంలో ప్రమాదం జరిగింది... ఎన్నింటికి అగ్నిప్రమాదంపై ఫైరింజన్‌కు కాల్ వచ్చింది అనే విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలో అంత త్వరగా మంటలు వ్యాపించడానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ద్వారా ఘటనకు కారణాలను కనిపెట్టాలని సిఎం సూచించారు. రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రి రాజధాని ప్రాంతంలో నిల్వచేసి పెట్టారు. పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి... ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటన వల్ల అనవసరమైన అడ్డంకులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజధాని ప్రాంతంలో, పనులు జరుగతున్న దగ్గర అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రతి నిర్మాణ సంస్థ తమ సామగ్రి నిల్వ చేసుకునే యార్డులో సిసి కెమేరాలు తప్పక ఏర్పాటు చేయాలి. అదే విధంగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. డ్రోన్ కెమేరాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలి. తమ సామగ్రి ఉన్న యార్డుల వద్ద తగిన భద్రత ఏర్పాటు చేసుకోవడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టడంపై కూడా నిర్మాణ సంస్థలు దష్టి పెట్టాలి. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలి. వారి రాకపోకలను కూడా గమనించాలి. అనుమానితులు ఉంటే ప్రశ్నించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. వరుస ఘటనలో అలజడి సష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ వద్దని... కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు, హోటల్స్, హాస్పిటాలిటీ, ఎస్ఐపీబీ లో ఆమోదం పొందిన ప్రాజెక్టు వివరాలు,హోమ్‌స్టేల పురోగతి, కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి, పర్యాటక ప్రాంతాలకు కల్పిస్తున్న ప్రచారంపై చర్చించారు. గోదావరి పుష్కరాల లోపే 'అఖండ గోదావరి' ప్రాజెక్టును పూర్తి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు.పర్యాటకుల సంఖ్యను పెంచేలా వినూత్న నిర్ణయాలు తీసుకోవాలని, బాధ్యతాయుత పర్యాటకానికి పెద్దపీట వేయాలని, క్రియేటివ్ ఎకానమీ డెవలప్ మెంట్ దిశగా చర్యలుండాలని అధికారులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంకు ముందు ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో--2026 వేదికగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో సంబంధిత ప్రతినిధులు రామ్ ప్రకాష్ మహేశ్వరీ, అంకుర్ మహేశ్వరిలు మంత్రి దుర్గేష్ ను ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులతో కలిసి విశాఖ వీఎంఆర్డీఏ పరిధిలో దాదాపు రూ.100 కోట్లతో ఏర్పాటు చేయబోయే అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ కు అనువైన స్థలాలు గుర్తించామని మంత్రికి వారు వివరించారు. అనతి కాలంలోనే తమకు పర్యాటక శాఖ అధికారులు అందించిన మార్గదర్శకత్వంపై వారు సంతప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగంపై ప్రత్యేక దష్టి వహించారని, త్వరితగతిన అనుమతులు మంజూరు చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమని మంత్రి దుర్గేష్ కు వారికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పర్యాటక శాఖ ఈడీలు పద్మావతి, శేషగిరిరావు, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మా రాణి సీలా, ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సత్యప్రభ, పర్యాటక శాఖ అధికారులు లెజ్వంతి, నాంచారయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ కదిరి మార్చి 24** :సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని కదిరి పట్టణంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మంగళవారం కదిరి పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని, పారదర్శకత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించి, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో ఆర్డీఓ వివిఎస్ శర్మ , మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ,సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఆర్డీవో గా జి. సూర్యనారాయణ రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ.




**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 24:** ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవో గా జి సూర్యనారాయణ రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఇంచార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య విజయవాడలోని జనరల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగమునకు రిపోర్టు చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. జి సూర్యనారాయణ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లాలోని కలెక్టరేట్ కోనేరు రంగారావు కమిటీ (కె ఆర్ ఆర్ సి సి) లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్గా విధులు కొనసాగిస్తూ, ధర్మవరం ఆర్డీవో గా బదిలీ అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని, కార్యాలయంలోని అధికారులు సిబ్బంది సహాయ సహకారాలతో డివిజన్ ను అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. తదుపరి కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన ఇంచార్జ్ ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే ఆర్డీటీకీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్

- ఆ రోజు నుంచి మంత్రి లోకేష్ దీనిపై బలంగా నిలబడ్డారు
- ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆనందం

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24:** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వలనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ జరిగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కి ఆమోదం తెలపడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత 50ఏళ్లుగా ఆర్డీటీ సంస్థ జిల్లాలో అందిస్తున్న సేవలు వెలకట్టలేనవన్నారు. వేలాది మంది పేదల జీవితాల్ని మార్చిన సంస్థ ఆర్డీటీ అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయం, క్రీడల్లో వారు చేసిన సేవలు ప్రభుత్వంతో సమానంగా ఉన్నాయన్నారు. అలాంటి సంస్థకు గత ప్రభుత్వ హయాం నుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇది తమ దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలిసి పరిస్థితి వివరించామన్నారు. జిల్లా ఎమ్మెల్యేలంతా ఢిల్లీకి వెళ్లగా అక్కడ ప్రత్యేకంగా ఒక ఎంపీని నియమించి.. ఆర్డీటీ ఫైల్ ను ముందుకు కదిలేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారన్నారు. ఆ తర్వాత మంత్రి నారా లోకేష్ కూడా దీనిపై బలంగా నిలబడ్డారన్నారు.



తాము ఆయన దృష్టికి సమస్య తీసుకెళ్లినప్పుడు మీరంతా ధైర్యంగా ఉండాలని.. కచ్చితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ తీసుకొస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన పలుసార్లు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి పరిస్థితిని వివరించారన్నారు. ఇప్పుడు రెన్యూవల్ గా అనుమతులు రావడంతో జిల్లా ప్రజల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. దీని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

# రైతులను లాభసాటిగా చేసేందుకు కృషి చేద్దాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ వేపకుంట సుధాకర్ నాయుడు

**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 24:** మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులను లాభసాటిగా చేసేందుకు సమర్థవంతంగా కృషి చేద్దామని రాప్తాడు మార్కెట్ కమిటీ చైర్మన్ వేపకుంట సుధాకర్ నాయుడు సూచించారు. రాప్తాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణ, కార్యదర్శి రూప్ కుమార్ సూపర్వైజర్ మల్లిక తో కలిసి పాలకమండలి సభ్యుల సమావేశం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సుధాకర్ నాయుడు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా రైతులకు మెరుగైన



సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. మార్కెట్ కు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామన్నారు. ముఖ్యంగా పంట ఉత్పత్తుల క్రయవిక్రయాల్లో పారదర్శకత పాటిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన




కల్పించాలన్నారు. త్వరలోనే రాప్తాడులో నూతన కార్యాలయాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతతో భూమిపూజ చేయిస్తామన్నారు. అనంతరం ఆర్డిటి సంస్థకు ఎఫ్. సి.ఆర్ .ఏ రెన్యువల్ పై కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై పీఎం మోడీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి లోకేష్ ఎమ్మెల్యే పైటవలసిందిగా చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.

# కరువు జిల్లా అనంతలో ఆర్.డి.టి. సేవలు పునరుద్ధరించడం హర్షణీయం

**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 24:** కరువు ప్రాంతంగా పేరుగాంచిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు పునరుద్ధరణకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం శుభపరిణామమని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన పీఎం నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మల పట్ల కృతజ్ఞతగా వారి చిత్రపటాలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేపకుంట సుధాకర్, వైస్ ఛైర్మన్ కిష్ట, కార్యదర్శి రూప్ కుమార్, ఎంపీడీఓ విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవోలు అశోక్, అచ్యుత్, నాయకులు సాకే జయరాముడు, సాకే నారాయణస్వామి, పాలచెర్ల ముత్యాలుతో కలిసి రాప్తాడు



ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా జిల్లాలో సామాజిక సేవలందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. జిల్లాలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధిలో, విద్యా, వైద్య రంగాలలో ఆర్డిటి పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని, అటువంటి సంస్థ సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరిపి సఫలీకృతం కావడం శుభపరిణామమని కొనియాడారు. ఈ ప్రక్రియలో చొరవ చూపిన సీఎంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీరన్న, గంగాధర్, సోమర నారాయణస్వామి, సీసీ రాము, రాము, ఎల్ఐసి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై శ్రీరామ్ హర్షం

- మంత్రి నారా లోకేష్ అలుపెరగని కృషి వలనే సాధ్యమైందన్న శ్రీరామ్

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24:** అనంతపురం జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డీటీకి కష్టం వస్తే.. ప్రజలకు కష్టం వచ్చినట్టేనని.. దానిని ఈ ప్రభుత్వం రానివ్వదని ధర్మవరం నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా సంస్థ నిర్వహణపై చాలా మందికి ఆందోళన ఉండేదని.. కానీ వాటన్నింటినీ కేంద్ర ప్రభుత్వం తొలగించిందన్నారు. ఇది జిల్లా ప్రజలకు ఒక పండుగ లాంటి రోజన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వలనే సాధ్యమైందన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ ఆగినప్పుడు తాము ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారు ఈ ప్రాంత ప్రజలకంటే ఎక్కువగా ఆలోచించారన్నారు. ఇది వారి బాధ్యతగా.. ఆర్డీటీ అంటే అభిమానంతో సమస్యను పరిష్కరించేలా చొరవ చూపారన్నారు. ఢిల్లీలో మన ఎంపీలతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి అడ్డంకుల్ని తొలగిస్తూ వచ్చారన్నారు. ప్రధానమంత్రి మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి సమస్యను వివరించి ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ సాధించారన్నారు. 1970కాలం నుంచి ఫాదర్ ఫెర్రర్ జిల్లా ప్రజలకు అందించిన సేవల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, గృహ నిర్మాణంలో లక్షల మందికి సాయం చేశారన్నారు. ఓ విధంగా ఇది జిల్లాకు జీవనాడిగా మారిందన్నారు. అలాంటి సంస్థకు కష్టం వస్తే... ఈ ప్రభుత్వం కూడా అలానే స్పందించిందన్నారు. అనేక ప్రయత్నాల తర్వాత ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కావడం పట్ల జిల్లా ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందులో మరీ ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు చెప్పాల్సిన రోజన్నారు. ఇక పై కూడా ఆర్డీటీ సేవల్ని విస్తృతం చేస్తూ.. జిల్లా ప్రగతిలో భాగస్వామ్యం చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీరామ్ అన్నారు...

# ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై అనంతలో సంబరాలు

- ఫాదర ఫెర్రర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించిన నేతలు

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24:** అనంతపురం జిల్లాకు ఎన్నో సేవలందిస్తోందన్న ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై అర్బన్ టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు కలెక్టరేట్ ఎదుట ఉన్న ఫాదర ఫెర్రర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర టిడిపి అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ తమ ఆనందాన్ని పంచుకున్నారు. జిల్లాలో లక్షలాది మంది ప్రజల్లో ఉన్న ఆందోళనకు నేటితో తెర పడిందన్నారు. ఆర్డీటీకీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాదని చాలా రకాలుగా చేసిన ప్రచారాలతో సర్వత్రా ఆందోళన కల్గిందన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఢిల్లీ స్థాయిలో చేసిన కృషితోనే ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందన్నారు. ఇందులో మంత్రి నారా లోకేష్ చొరవ గురించి ప్రత్యేకంగా చెప్పాలన్నారు. ఆయన ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డీటీ గురించి మాట్లాడారన్నారు. ఆ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రధాన్యత గురించి వివరించారన్నారు. అందుకే అది




సాధ్యమైందన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం అది తామే సాధించినట్టుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. వారి ఉనికి కోసం గల్లీలో చేసే కార్యక్రమాల గురించి ఎవరూ పట్టించుకోలేదన్నారు. వారికి చిత్తశుద్ధి ఉంటే వైసీపీ ప్రభుత్వం ఉండగానే అది చేయాల్సి ఉండేదన్నారు. ఏదేమైనా జిల్లా ప్రజలకు ఇది మంచి శుభవార్త లాంటిదని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, బొమ్మినేని శివ, పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు సాకే లక్ష్మీనరసింహ, తొండపునాటి రమేష్, రాజారావు, కాయగూరల శ్రీధర్, మణిరవి, గోపాల్ గౌడ్, వన్నూరప్ప, పొట్లూరు కేశవ నాయుడు, ఓంకార్ రెడ్డి, నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.డి.టి. కి అండగా నారా లోకేష్ టీడీపీ యువత అభినందనలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 24:** ప్రస్తుతం ఆర్ డి టి సంస్థ కు అండగా నిలిచి కేంద్రం తో సాయం అందేలా కృషి చేసిన టీడీపీ మంత్రి యువత ఆశా జ్యోతి నారా లోకేష్ ను కలసి ఆయనకు గుట్టూరు టీడీపీ యువ నేత రానా ప్రతాప్ రాయల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన నారా లోకేష్ గారు. తెలుగు సంవత్సరం ఉగాది రోజు నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. యువతకు జాబు క్యాలెండర్ ప్రకటించిన శుభ సందర్భంగా. యువనేత, విద్య ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ అన్న గారికి ధన్యవాదాలు తెలియజేసిన గుట్టూరు టీడీపీ యువ నాయకుడు ఎం. రాణాప్రతాప్ రాయల్. ఆనాడు యువగళం పాదయాత్రలో యువతకు భరోసా ఇవ్వడం జరిగినది చెప్పిన ప్రకారం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉగాది పండుగ శుభ సందర్భంగా 10060 ఉద్యోగాలు ముందుగానే తేదీని ప్రకటించి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని ఘనత కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ధన్యవాదములు.. నా తరుపున యువత తరుపున నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్డీటీకీ ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ

: తమ కూటమి ప్రభుత్వానికి జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయడం గొప్ప నిదర్శనం

- : రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24:** ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్)కి ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేశామని కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందిందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో అత్యంత కీలకమైన ఆర్డీటీకీ ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయడంలో సహకరించి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, కీలకంగా వ్యవహరించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి, కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్ షా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయడంతో జిల్లాలో ఆర్డీటీ సేవలు యధాతధంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వానికి జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయడం గొప్ప నిదర్శనం అన్నారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసిన ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు.

**అంకుశం న్యూస్ నంద్యాల్ మార్చి 24:** న్యూ ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆమె నివాసంలో మంగళవారం ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, రిటైర్డ్ ఐ జి లు, ఏ డి జి లు,, సి ఐ ఎస్ ఎఫ్ డి ఐ జీ స్థాయి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలు, ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిపాదనలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తెలియజేయడం జరిగింది. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, అవసరమైన విధాన మార్పుల కోసం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని వారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చినట్లు చెప్పారు.



న్యూ ఢిల్లీలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని కలిసి వారి సమస్యలు తెలుపుతున్న ఫార్సెస్ అసోసియేషన్ ప్రతినిధులు

## రోడ్డు ప్రమాదాలు జరగడానికి వీల్లేదు-

- రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 24** :- అనంతపురం జిల్లాలో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరగడానికి వీలులేదని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనిలిరోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా



కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే గుర్తించిన 23 చోట్ల పెయిడ్ పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని, వెంటనే పనులు మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. రాప్తాడు వద్ద రైల్వే బ్రిడ్జి పూర్తి కావడం జరగగా, ఈనాడు కార్యాలయం నుంచి కందుకూరుకు వెళ్లే రోడ్ లో రైల్వే బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, స్పీడ్ బ్రేకర్లను, అండర్ పాస్ ను, సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఎన్.హెచ్ 42 నుంచి రాప్తాడు వద్దనున్న ఎన్.హెచ్ 44 జాతీయ రహదారికి వెళ్లే చోట, ఎన్.హెచ్44 రహదారి నుంచి అమరావతి హైవేకి వెళ్లే చోట ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయా చోట్ల ఆర్.అండ్.బి, పోలీస్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ సకాలంలో చేయడం లేదని, ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా వెళ్లి సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.
- ఈ సమావేశంలో ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, ఐరాడ్ జిల్లా మేనేజర్ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టిబి నిర్మూలనకు ప్రైవేటు సంస్థలు ముందుకు రావాలి-జాయింట్ కలెక్టర్

- గ్రాసిం ఇండస్ట్రీస్ సహకారానికి అభినందనలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** ఈస్ట్ గోదావరి జిల్లాలో టిబి (క్షయ వ్యాధి) నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు పరిశ్రమలు కలసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. రాజమండ్రిలోని టిబి కంట్రోల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలభద్రపురంలోని గ్రాసిం ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ టిబి నిర్మూలన కార్యక్రమాలకు అందిస్తున్న సహకారాన్ని జాయింట్ కలెక్టర్ అభినందించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో పరిశ్రమల పాత్ర కీలకమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. టిబి వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్సపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో గ్రాసిం ఇండస్ట్రీస్ వంటి సంస్థలు అందిస్తున్న మద్దతు అభినందనీయమని అన్నారు.భవిష్యత్తులో కూడా టిబి నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు పరిశ్రమలు ఇలాగే ముందుండి సహకరించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అనంతను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి జగదీష్**





**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 24 :** డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు . మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు -- అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, NCORD) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా ఓ ఆనంద్ కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో డీ-అడిక్షన్ సెంటర్‌కు సంబంధించి మెడికల్ ఆఫీసర్ మరియు స్టాఫ్ ఖాళీలు ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయినప్పటికీ నియామకాలు జరగలేదని, ఈ ప్రక్రియను 3 రోజుల్లో పూర్తి చేయాలని, డీ-అడిక్షన్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ప్రిజన్ వార్డ్ కు అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. విద్యార్థులకు అక్రమంగా టొబాకో ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వారిపై టాక్స్, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఈగల్ మరియు ఇతర శాఖలు కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కర్ణాటక సరిహద్దు మండలాల్లో కొంతమంది పశువుల ఆరోగ్య కారణాల పేరుతో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించడం జరగగా, వ్యవసాయ శాఖ మరియు స్థానిక పోలీసులు కలిసి చట్టం యొక్క తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ముట్టుకోరు" అని ఐజిపి చెప్పిన విషయాన్ని తెలియజేశారు. అన్ని శాఖలు సమన్వయంతో అనంతపురం జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. గ్రామాల్లో గంజాయి సాగుపై కింది స్థాయి అధికారులకు, ఫారెస్ట్ బీట్ అధికారులకు, ఈగల్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972పై అవగాహన మరింత పెంచాలన్నారు.

- ఈ సమావేశంలో ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరో (డిసిఆర్బి) సిఐ వలిభాష, జిల్లా అటవీ అధికారి శివరాం, గుంతకల్లు రైల్వే ఎస్పి వెంకటేశులు, ఎక్సైజ్ ఏఈఎస్ రేవతి, ఎపిఎస్ఆర్టిసి డిఎం శ్రీకాంత్, డివిఈఓ గురువయ్యశెట్టి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిసి వీర్రాజు, ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పీ రాజగోపాలన్, జిల్లా సిరికల్చర్ ఏడిఎస్ విజయ్ కుమార్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డ్రగ్స్ ఎడి ఓవి.కుమార్ రెడ్డి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఈగల్ సెల్ అధికారి హనుమంతు, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**అంకుశం న్యూస్ కదిరి మార్చి 24:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు మంగళవారం కదిరి పట్టణంలోని తొమ్మిదవ వార్డు సయ్యద్ వీధిలో షాహిదా, నిసార్ అనే లబ్ధిదారుల ఇంటిపైన విద్యుత్ శాఖ అధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య ఘర్ యూనిట్ ను కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా కలెక్టర్ కు సూర్య ఘర్ పథకం యూనిట్ను ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన దేశం పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ముందడుగు వేస్తోందన్నారు ఈ క్రమంలో, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన మనందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా సబ్సిడీ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. 1 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ ప్యానెల్‌కి రూ.30,000/-, 2 కిలోవాట్లకు రూ.60,000/-, మరియు 3 కిలోవాట్లకు రూ.78,000/- వరకుసబ్సిడీ వస్తుందన్నారు. 1 కిలోవాట్ సోలార్ ప్యానెల్ నెలకు సుమారు 120 యూనిట్లు, 2 కిలోవాట్లు 240 యూనిట్లు, మరియు 3 కిలోవాట్లు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి వస్తుందన్నారు ?ఉదాహరణకు 3 కెవి సోలార్ పలకలు పెట్టుకోవాలంటే సుమారు 2 లక్షల 20 వేలు ఖర్చు అవుతుందని అందులో 78000 రూపాయలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందన్నారు . 10 శాతం పెట్టుబడి మనం పెట్టుకుంటే, 90 శాతం బ్యాంక్ నుండి లోన్ ఇస్తారని చెప్పారు. ఈ సోలార్ పలకలు నుండి సుమారు 360 నుండి 400 యూనిట్లు వరకు ఉత్పత్తి అవుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్ పెట్టుకోవడం ద్వారా ప్రతి వినియోగదారుడు ఉత్పత్తిదారుడు అయ్యి మన గ్రామాలే కాలుష్యరహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మారాలని ఆశిస్తున్నానని వివరించారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వినియోగించడం వల్ల, మీ నెలవారీ కరెంట్ బిల్లులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు . మీ గృహ అవసరాలకు మించి అదనంగా ఉత్పత్తి అయిన యూనిట్లు విద్యుత్ సంస్థ యూనిట్ కు 2.09 రూపాయలుకు కొనుగోలు చేసి మీ అకౌంట్ కు జమచేస్తుందని..దీని ద్వారా మీకు అదనపు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడి కొరకు బ్యాంకులు 6% వడ్డీతో 90% వరకు లోన్ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ, డిడిఓ వెంకటరత్నం, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ రెడ్డి శేఖర్, విద్యుత్ శాఖ డి ఈ కృష్ణదేవ ఏఈలు చెన్నకృష్ణ, లిఖిత్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో పోలప్ప ఎంఈఓ చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 2022లోనే ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ సమస్య వచ్చింది

**- ఆ రోజే వైసీపీ స్పందించి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదు**

**- సీఎంచంద్రబాబులిమంత్రి నారా లోకేష్ కృషి వలనే ఇది సాధ్యమైంది**

**- ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ శ్రీరామనవమి కానుక**

**- ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు దగ్గుబాటి ప్రసాద్ ఎమ్మెస్ రాజు సురేంద్రబాబు వెల్లడి**




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24:** గత ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే జిల్లాకు సమస్యలు వచ్చాయని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా ఆర్డిటి సమస్యను వదిలివేయడంతోనే జిల్లా ప్రజలకు అన్యాయం జరిగిందని ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ సమస్య 2022లోనే వచ్చిందని.. ఆ రోజే వైసీపీ నాయకులు సరిగా స్పందించి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు లువిమర్శలు చేశారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆర్.అండ్.బి అతిథి గృహంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ కాల్వ శ్రీనివాసులు ఎమ్మెస్ రాజు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సురేంద్రబాబుమాట్లాడుతూ ఆర్డీటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సేవలందిస్తున్న సంస్థ అన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయం, గృహ నిర్మాణాలు, క్రీడల్లో అనేక సేవలందించారన్నారు అటువంటి సమస్యకు ఇబ్బంది వస్తే జిల్లా ప్రజా ప్రతినిధులుగా మేమందరము ఐకమత్యంగా కేంద్రము రాష్ట్ర దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారు. విన్సెంట్ ఫెర్రర్ దగ్గర నుంచి మాంఛో ఫెర్రర్ వరకు వారు చేసిన కార్యక్రమాలు వెలకట్టలేనివన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నుంచే ఆర్డిటికీ నిధులు రాకుండా ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కానీ వారు ఏ రోజు దీని గురించి పట్టించుకోలేదన్నారు. ఈ 20 నెలల కాలంలో జిల్లా ఎమ్మెల్యేలు రాష్ట్రంలో ఎంపీలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. ఇటీవల జిల్లాకు వచ్చిన సమయంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా ఒక హామీ ఇచ్చారని... ఇచ్చిన హామీ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా తో మాట్లాడి ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించారన్నారు. మరో ఐదేళ్లపాటు విదేశీ నిధులు రావడానికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ఆర్డిటి సేవలు 2031 వరకుయధావిధిగా కొనసాగుతాయన్నారు. వైసిపి నేతలు కేవలం జిల్లాలో పాదయాత్రలు నిరసనలు అంటూ షో చేశారు కానీ.. అవి జిల్లా దాటి కూడా పోలేదన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ వలనే ఇది సాధ్యమైందన్నారు. ఇక నుంచి ఆర్డీటీకి మరింత సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వం మా తెలుగు రాష్ట్రాల ప్రజలకు శ్రీరామ నవమి సందర్భంగా అందించిన కానుకగా ఇది భావిస్తున్నామని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారుటి ఎమ్మెస్ రాజు సురేంద్రబాబు లు అన్నారు .

## లొల్లలోబ్రిడ్జికి శంకుస్థాపన చేసి, ఉచ్చిలి లో మంచినీటి కుళాయిని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**- బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వాడపల్లి వెళ్లే భక్తులకు మరింత సౌకర్యం**

**- వాడపల్లి అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తా**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.లొల్ల - వాడపల్లి మార్గంలో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జికి ఆయన మంగళవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే లొల్ల మీద నుంచి వాడపల్లి వెళ్ళే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. వేగంగా పనులు పూర్తి చేసి వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఉచ్చిలి గ్రామంలో ముదునూరి వీరబాబు స్వంత నిధులు రూ.5లక్షలతో నిర్మించిన మంచినీటి కుళాయిని ప్రారంభించారు. వేసవిలో తాగునీటి కొరత రాకుండా ఈ కుళాయి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ముదునూరి వీరబాబును అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,ముదునూరి వెంకటరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, కాయల జగన్నాథం, కొసంపూడి రామకృష్ణరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమార్తె వివాహనికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను ఆహ్వానించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జీ=జ కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 వ తేదీన జరగబోయే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని ఢ పాణ్యం శాసనసభ్యురాలు,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు జనార్ధన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని హైదరాబాద్ లో హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటులు శ్రీ నందమూరి బాలకృష్ణని కోరుతూ శుభలేఖను అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,జనసేనపార్టీ రావాడనాగు.

## ఓటర్ల జాబితాలు వివరాలుపై ప్రత్యేక సమావేశం !



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 24:** ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం రూరల్ ప్రాంతాలలోని మొత్తం ఓటర్ల వివరాలను పరిపాలన అధికారిని ఖతిజున్ కుబ్రా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గంలో 2,47,849 మంది ఓటర్లు కలరని, ఇందులో పురుషులు 1,22,619 మంది, మహిళలు 1,25,209 మంది, ఇతరులు 21 మంది కలరని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా తమ ఓటు హక్కు నమోదు పూర్తి చేసుకోవాలని వారు తెలిపారు. తదుపరి ఓటర్ల జాబితాలో కొత్త నమోదును, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక తాసిల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్, ఎలక్షన్స్ సీనియర్ సహాయకులు వి ఆర్ వో రవి శేఖర్ రెడ్డి రెవిన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీలో లోటుపాట్లు లేకుండా చూడండి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి**



**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 24:** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు వయస్సుకు తగిన ఎత్తు, బరువు కలిగి ఉండేలా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పౌష్టికాహారం పంపిణీలో లోటుపాట్లు లేకుండా చూడాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి సూచించారు.. మంగళవారం రాప్తాడు రెండో సెంటర్ ఎర్రగుంట లోని రెండు అంగన్వాడి కేంద్రాలను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, పిల్లల ఎత్తు, బరువులను స్వయంగా తనిఖీ చేసిన ఆమె, చిన్నారుల వివరాలను రికార్డుల్లో మరియు 'పోషణ్ ట్రాకర్' యాప్‌లో ఎటువంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తక్కువ బరువున్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి తల్లిదండ్రులకు ఆరోగ్య జాగ్రత్తలపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఒకవేళ ఎక్కడైనా జరిగితే వెంటనే 1098 నంబరుకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, భారతి, ఈశ్వరమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 27 న ఘనంగా ధర్మవరం లో శ్రీ రామ నవమి వేడుకలు !



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 24:** ఈనెల 27 శ్రీ రామ నవమి సందర్భంగా ధర్మవరం లో పలు చోట్ల శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతోంది. నేసే పేట శ్రీ శమీ నారాయణ స్వామి ఆలయం లో వారం రోజుల పాటు శ్రీ రామ సప్తహం భక్త మండలి ఆధ్వర్యంలో భజనలు నిర్వహిస్తారు. శ్రీ గజానాణ్య పట్టు శాలి సంఘం గజానాణ్య పట్టు సాలి మహిళా సంఘం, గజానాణ్య పట్టు సాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 3 వతేది వరకూ జరుగుతాయి 4 వతేది అన్నదానం కార్యక్రమం ఆలయం లో ఏర్పాటు చేశారు.అదేవిదంగా కొత్త పేట ఆంజనేయ స్వామి గుడిలో పానకం వడ పప్పు ప్రసాదం భక్తులకు పంపిణీ చేస్తారు. ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఉట్లమాను ఉత్సవశీ నిర్వహించడం జరుగుతుంది. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు.మరియూ ఉదయం 6 గంటలకు బాలరాజు సాకే సాయి కుమార్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలు ఏర్పాటు చేశారు. గొట్లూరు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలతో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని శ్రీ ఆంజనేయ స్వామి సేవా సమితి నిర్వాహకులు దాసరి రామాంజనేయులు తెలిపారు. అదేవిదంగా ధర్మవరం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కలవల బదరి నారాయణ దంపతుల ఆధ్వర్యంలో వాసవి నూతన సత్రం లో సీతారామ కళ్యాణం వేడుకలు అన్నదానం జరుగుతుంది.